# మీ బ్యాంకుకి మరియు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ కి ఫిర్యాదులు చేసే విధానం తెలుసుకోండి

ఆర్థిక అక్షరాస్యతా సప్తాహం
జూన్ 4-8, 2018

ఒక వినియోగదారుగా, మీ రోజువారి బ్యాంకింగ్ సేవల్లో **ATM** లో నగదు విడుదలకాకపోవడం వల్ల సొమ్ము విత్‌డ్రా చేయలేక పోవడం, మీకు ముందు తెలపకుండా రుసుములు విధించడం, క్రెడిట్ కార్డు లావాదేవిల్లో ఇబ్బందులు వంటి సమస్యలు ఎదుర్కొన్నప్పుడు నివారణ కోసం మీ బ్యాంక్ అధికారులని సంప్రదించండి. వారి ద్వారా పరిష్కారం లభించకపోతే, మీ ఫిర్యాదుల పరిష్కారం కోసం, ఈ క్రింది పద్ధతి పాటించండి.




## బ్యాంకుకు ఫిర్యాదు

**1** మీ బ్యాంకు శాఖలోని ఫిర్యాదుల పుస్తకంలో, ఫిర్యాదు నమోదు చేయండి. అటువంటి పుస్తకం అందుబాటులో లేకపోతే, దానికోసం అడిగి, నమోదు చేయండి లేదా బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయండి.

**2** బ్యాంకు శాఖలో ఫిర్యాదుల పరిష్కారానికి సంప్రదించవలసిన అధికారుల పేర్లు ప్రదర్శించకపోతే, అడిగి తెలుసుకోండి, ఫిర్యాదుల పరిష్కారానికి, బ్యాంకుల్లో ఒక నోడల్ అధికారి వుంటారు.

## బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు

**3** బ్యాంకు ఒక నెల రోజుల్లోపల మీ సమస్యను పరిష్కరించకపోతే రిజర్వ్ బ్యాంకు, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించండి. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ మీ సమస్యను శీఘ్రంగాను ఉచితంగాను పరిష్కరిస్తారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ బ్యాంకింగ్ సేవలకు సంబంధించి అనేక రకాల సమస్యలను పరిష్కరిస్తారు.

**4** ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయుటకు https://bankingombudsman.rbi.org.in వెబ్‌సైట్‌లో 'ఫిర్యాదు ఫారం' పై క్లిక్ చేయండి. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయుటకు, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకంలో ఈయబడిన ఫిర్యాదు ఫారం ఉపయోగించడం మంచిది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకం, వారి అధికార పరిధి, వారి చిరునామాలు https://bankingombudsman.rbi.org.in లో కలవు.
పూర్తి వివరాలకోసం. https://bankingombudsman.rbi.org.in దర్శించండి.

ఆర్థిక అక్షరాస్యత – ఐశ్వర్యానికి రాచబాట

BO
బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్

ఆర్థిక సంఘటిత మరియు వికాస విభాగము
భారతీయ రిజర్వు బ్యాంక్
www.rbi.org.in